



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శనివారం 20 సెప్టెంబర్ 2025  4 పేజీలు

# ఆపదలో సంజీవని@ 108




- 108 అంబులెన్స్ ప్రారంభించి ఇరవై ఏళ్ళు
- గర్భిణీలు, బాలింతలు, ప్రమాదంలో గాయపడ్డావారికి సహాయంగా...
- ఎవరికైనా..ఎప్పుడైనా అత్యవసర పరిస్థితులల్లో గుర్తొకొచ్చేది 108



సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

రోడ్డుపై ప్రమాదం జరిగినా.. ఇంట్లో ఎవరికైనా అత్యవసర పరిస్థితి ఏర్పడిన.. రయ్..రయ్... కుయ్..కుయ్మంటూ అత్యవసర సమయాల్లో సమాచారం రాగానే వెళ్లి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణం పోసే వాహనం 108 అంబులెన్స్. అలాంటి 108 అంబులెన్స్ సేవలు ప్రారంభమై నేటికి 20 సంవత్సరాలు పూర్తయింది. 2005 ముందు సరైన వాహన సదుపాయాలు లేక ఎంతో మంది వైద్యం అందక చనిపోయిన ఘటనలను చూసి 2005 ఆగస్టు 15న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసుకున్నారు. 2లో

## విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

2లో

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి





### పోలీసులు నిబద్ధతతో పాటు

## క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

2లో

- పోలీసులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

## రోడ్డు బాగు చేయండి .....సారు

### - అధికారుల అలసత్వం.. గ్రామస్తులకు శాపం

సూర్య వేల్పూర్



వేల్పూర్ మండల కేంద్రానికి రామన్న పేట గ్రామానికి మధ్య మొన్న కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా తెగిపోవడంతో రామన్నపేట గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రామన్నపేట గ్రామానికి వేల్పూర్ మండల కేంద్రం మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది కానీ మొన్న కురిసిన (మిగతా 2లో)




ఏగుల నర్సింలు
(చైర్మన్) అధ్యక్షులు

ఎల్లారెడ్డి మండల ప్రజలకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
బతుకమ్మ మరియు దసరా
శుభాకాంక్షలు



మత్తమాల ప్రశాంత్ గాడ్
ఉపాధ్యక్షులు( వైస్ చైర్మన్)

ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్స్

1. మర్రి సూర్య ప్రకాష్ 2. మాద్ది పొలయ్య 3. యెంగల బాలరాజు 4. లంబాడి లక్ష్మణ్ 5. చెర్ల పోచవ్వ 6.బాండ్ల సాయిలు 7. చేన్నంగారి సుకేంధర్ రెడ్డి 8. మాచబోయిన సత్యవ్వ 9. నాగం గోపిక్రిష్ణ 10. పాల్దే నారాయణ 11. నర్ల నర్సింలు. 12.సిఈఓ.యం. విశ్వనాథం

సొసైటీ సిబ్బంది

1. బి. సత్యనారాయణ.2. యస్. శ్రీనివాస్.. కె.మల్లేష్ 3.కె. సాయబాబా

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం.
-ఎల్లారెడ్డిసొసైటీ పాలకవర్గ సభ్యులు

# ఆపదలో సంజీవని @108

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాలకు ఈ అంబులెన్స్ సేవలను పరిచయం చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దక్కింది. ప్రైవేట్ కంపెనీ భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర సమయాల్లో సేవలు అందించేందుకు ఈ వాహనాలను అందుబాటు లోకి తీసుకువచ్చారు. 108 సేవలను ప్రారంభించి 20 సంవత్సరాలు పూర్తికాగా విరామ రహిత సేవలతో ఈ కాలంలో ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ఆపద్బాంధవ వాహనం. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ మహమ్మారి విజృంభించిన సమయంలో కూడా 108 వాహన సిబ్బంది విరామం లేకుండా ఫ్రంట్ లైన్ వారియర్లుగా ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రులకు బాధితులకు మరింత వేగంగా వైద్యం అందించేందుకు ఆధునిక సాంకేతిక తొ కూడిన పరికరాలను అంబులెన్స్ లో అధికారులు అమర్చారు. వాహనాలకు ప్రత్యేక జీపిఎస్ విధానాన్ని అమర్చారు.ఎక్కడైనా ప్రమాదం జరిగిందని 108 అంబులెన్స్ కు ఫోన్ రాగానే ఆ వచ్చిన ఫోన్ కాల్ వెంటనే అతడి మొబైల్ కు ట్రాకింగ్ లింక్ కూడా వెళ్తుంది దాని ద్వారా క్షతగాత్రుల వద్దకు క్షణాల్లో వెళ్లి ప్రాణాపాయం నుండి రక్షిస్తున్నారు. అంబులెన్స్ లో మినీ ఆక్సిజన్ సిలిండర్ తో పాటు, క్రిమిసంహారక మందు తాగిన వ్యక్తి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడే సెక్షన్ ఆపరేటర్ ను ఏర్పాటు చేశారు. ఆక్సిజన్ లెవెల్స్, పల్స్ తెలుసుకునేందుకు అధునాతన ఆటోమేటిక్ మానిటర్ సైతం అందుబాటులో ఉండడంతో ప్రమాద పరిస్థితుల్లో ఉన్న వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని టెక్నీషియన్ ముంద`స్తుగా పసిగట్టి మెరుగైన సేవలు అందిస్తున్నారు. గర్భిణీలు బాలిం తలను ఆసుపత్రికి తీసుకువచ్చి మళ్ళీ102 వాహనాల్లో వారి ఇండ్లకు సురక్షితంగా చేర్చుతున్నాయి.

**- నవజాత శిశువుల పాలిట సంజీవని**

**108 నియోనేటల్ అంబులెన్స్**

అప్పుడే పుట్టినటువంటి నవజాత శిశువులు తల్లి గర్భంలో నుండి పుట్టగానే ఏదో ఒక లోపంతో ఇబ్బంది పడుతూ ఉంటారు. తక్కువ బరువుతో పుట్టడం, శ్వాస సరిగా తీసుకోలేకపోవడం ఉమ్మ నీరు మింగడం, బిడ్డ అడ్డం తిరగడం వంటి ఆపత్కాలంలో హైదరాబాద్ వరంగల్ లాంటి మహానగరాలకు తరలించేందుకు నవజాత శిశువు అంబులెన్స్ లను జిల్లాకు ఒకటి చొప్పున 33 జిల్లాలకు జిల్లా మాతా శిశు కేంద్రాలకు అనుసంధానం చేశారు . ఈ అంబులెన్స్ లో అధునాతన పరికరాలు వెంటిలేటర్, సిరంజి పంపు, ఇన్ఫ్యూజన్ పంపు, మల్టీపారామీటర్, ఆక్సిజన్ ఇంక్యుబేటర్ వంటి సౌకర్యాలు శిశువును ఆసుపత్రికి తరలించే సమయంలో ఇంక్యుబేటర్ లో పెట్టడం వలన తల్లి యొక్క గర్భంలో ఉన్నట్టుగా ఉంటుంది. దీనివలన సరైన సమయానికి సరైన చికిత్స అందిస్తూ నవజాత శిశువుల పాలిట సంజీవనిగా మారుతున్నాయి. భారతదేశంలో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాక అత్యవసర వైద్య సేవలు అంది మరణాల రేటు భారీగా తగ్గాయి.

# విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థాయిలో నిలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా కలెక్టర్ శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ బోధనాభ్యాసన సామాగ్రి మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మేళాను ప్రారంభించారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి 250 మంది ఉపాధ్యాయులు బోధనాభ్యాసన సామాగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు తగ్గట్టుగా విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని అన్నారు. ప్రాథమిక స్థాయిలో పునాది బలంగా ఉంటేనే ఉన్నత విద్యలో రాణించగలుగుతారని అన్నారు. పిల్లలకు తరగతి గదిలో అభ్యసన సామగ్రి తప్పనిసరిగా వినియోగించి విద్యా పట్ల ఆకర్షితులను చేయాలని అన్నారు. విద్యార్థులు వినడం కంటే నమూనాలను ప్రత్యక్షంగా చూడడం ద్వారా అధికంగా నేర్చుకోగలుగుతారని అన్నారు.చక్కటి ప్రదర్శనలను చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందిస్తు అ పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్తలు వేణుగోపాల్, నాగవేందర్, రమణరావు, పరీక్షల కమీషనర్ బలరాం, డీసీఈబీ కార్యదర్శి లింగం, ఎంఈవో లు ఎల్లయ్య, ఆనందరావు, రాజులు, యూసఫ్, రామస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోనారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశరీ, సంధ్య, సునీత,కృష్ణ సుమారుగా 200ఉపాధ్యాయ లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు నిబద్ధత తో పాటు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

**- పోలీసులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**- పోలీసుల ఉత్తమ పనితీరుకు జిల్లా ఎస్పీ అవార్డులు తప్పిదాలు చేస్తే శాఖ పరమైన చర్యలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పోలీసు సిబ్బంది అధికారులు నిబద్ధతతో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో పోలీసులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో వచ్చిన వరదల సమయంలో ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది చేసిన విధులను ప్రత్యేకంగా అభినందించారు ఉత్తమ పనితీరుకు రివార్డులు అందుతాయన్నారు. అలాగే తప్పిదాలకు పాల్పడితే శాఖా పరమైన చర్యలు తప్పవు అన్నారు. వరదల సమయంలో జిల్లాలో పోలీసు సిబ్బంది చేసిన సేవలు జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అభినందించినట్లు తెలిపారు. ప్రతి పోలీసు సిబ్బంది పనితీరు పైన పోలీస్ శాఖ ప్రతిష్ట ఆధారపడి ఉంటుందన్నారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి వెంటనే రివార్డులు అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే తప్పులు జరిగితే తగిన శాఖ పరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విధులకు ఎట్టి పరిస్థితుల్లోనూ గైరాజరు కాకూడదని అన్నారు. అవసరమైతే సరియైన కారణాలతో సెలవు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వీధుల్లో గాని వ్యక్తిగత జీవితంలో గాని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమకు తెలియజేయాలని అన్నారు. మంచి నిబద్ధతతో విధులు నిర్వహించి కామారెడ్డి జిల్లాలో పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలోని హోంగార్డులకు రైన్ కోట్స్ ఉలెన్ జెర్సీలు ఎస్పి రాజేష్ చంద్ర చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ డిసిఆర్ సిఐ రిజర్వ్ ఇన్స్పెక్టర్ అడ్మిన్ సంతోష్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ హోం గార్డ్స్ కృష్ణ ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు బాగు చేయండి .....సారు

(మొదటి పేజీ తరువాయి)

భారీ వర్షాలకు మండల కేంద్రానికి గ్రామానికి మధ్య అనుసంధానం తెగిపోయింది. గ్రామస్తులు తిరిగి మోర్తాడ్ నుండి వేల్పూర్ మండల కేంద్రానికి రావడానికి 25 కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయితే గతంలో కురిసిన వర్షాలకు ఇలాగే కావడంతో తాత్కాలిక మరమ్మత్తులు చేసి అధికారులు మామ అనిపించారు కానీ మొన్న కురిసిన వర్షాలకు అధికాస్త దిగిపోవడంతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఎవరికైనా అనారోగ్య రీత్యా ప్రయాణం చేయాలంటే వేల్పూర్ గుండా ఆర్మూర్ కు దగ్గరగా ఉంటుంది కానీ ఇప్పుడు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. కురిసిన వర్షాలకు ధ్వంసమైన రోడ్డును కాంగ్రెస్ నాయకులు పర్యవేక్షణ చేసి నిధులు మంజూరు చేయాలని పై అధికారులకు విన్నవిస్తామని తెలిపిన మాటలు నీటి మూటలు అయ్యాయి. రామన్నపేట గ్రామానికి నిత్యవసర వస్తువులకు వ్యవసాయదారుల కు కావలసిన వస్తువులను తెచ్చుకోవడానికి వేల్పూర్ మండలం ప్రధాన కేంద్రంగా ఉండేది. కానీ ఇప్పుడు అధి కాస్త దూరం కావడంతో నానయాతన పడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు పర్యవేక్షణ చేసి మరమ్మత్తులు చేస్తామని మాట ఇచ్చి మర్చిపోయారని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇటు అధికారులు అటు నాయకులు సమన్వయ ధోరణి ఏర్పంచుకొని మా గ్రామానికి రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. రామన్నపేట గ్రామాన్ని కొత్తగా ఏర్పడిన మండలాల్లో భాగంగా మోర్తాడు మండలం నుండి వేల్పూర్ మండలానికి మార్చారు. ఇప్పుడు గ్రామానికి ప్రతి ఏటా ఇదే సమస్య ఎదురు ఉండడంతో మోర్తాడ్ మండలానికి గ్రామం ఉన్నప్పుడు సౌకర్యాలు మెండుగా ఉండేవని అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ఇటు అధికారులు అలసత్వం నాయకుల మాటలు నీటి మూటలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# నిరుపయోగంగా బస్ షెల్టర్

**సూర్య- నవీపేట్**

నిజామాబాద్ బాసర రహదారిపై బీడీ కాలోనీ ప్రయాణికుల సౌకర్యార్థంగా నేచురల్ డైరీ వద్ద 5 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్ నిరుపయోగంగా మారింది. ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్ నిర్మించగా బస్సులు షెల్టర్ వద్ద ఆగడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్సు షెల్టర్ ఉపయోగం లో లేకపోవడంతో వృధాగా మారి యాచకులకు, తాగుబోతులతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు స్థావరంగా మారి చెత్తాచెదారం పేరుకుపోయి అశుభ్రంగా దర్శనమిస్తుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులు ఎండకు ఎండుతూ వర్షానికి నానుతూ పడిగాపులు కాస్తూ బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి బస్ షెల్టర్ వద్ద బస్సులు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అస్తిపంజరం కలకలం

**సూర్య- నవీపేట్**



నాగేపూర్ శివారు గుట్ట ప్రాంతంలో అస్తిపంజరం కలకలం రేపుతోంది. గుర్తు తెలియని వ్యక్తి అస్తిపంజరం లభ్యమైన సంఘటన నాగేపూర్ శివారు గుట్ట ప్రాంతంలో శుక్రవారం చోటుచేసుకుందని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నాగేపూర్ శివారు గుట్ట ప్రాంతంలో కుళ్లిపోయిన స్థితిలో గుర్తుతెలియని మృతదేహాన్ని చూసిన గొర్రెల కాపరులు గ్రామస్తులకు తెలిపినారు. గ్రామస్తుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని చూడగా గోనె సంచిలో చుట్టబడి కుళ్లిపోయిన స్థితిలో సుమారు 35 సంవత్సరాల వయసు గల మృతదేహం ఒంటిపై నలుపు రంగు జీన్ ప్యాంట్, ఎరుపు రంగు టీ షర్ట్, ఎరుపు రంగు జాకి డ్రాయర్, ఎరుపు రంగు మొలతాడుతో కూడిన అస్తిపంజరం కనిపించింది. పంచనామ నిర్వహించిన పోలీసులు హత్యకు గురై ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఇక్కడే హత్య చేయబడ్డాడ ఇతర ప్రాంతంలో చేసి ఇక్కడికి తీసుకొచ్చారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అస్తిపంజరాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు సిఐ తెలిపారు. ఆయనతో పాటు ఎస్సై తిరుపతి ఉన్నారు.

## దసరా పండుగ సందర్భంగా ఊరికి వెళ్లేవారు

# తప్పనిసరి జాగ్రత్తలు తీసుకోవాలి

### - పోలీస్ కమిషనర్ వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

దసర పండుగ సెలవులకు వెళ్లే వారు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలు తూ.చ తప్పక పాటించవలెను. 1.ఉదయం వేళ రద్దీ పేపర్లు,ఖాళీ సంచులు పూల మొక్కలు,హర్ ఏక్ మాల్ వస్తువు లను విక్రయించే వారిపై " నిఘా" పెట్టండి. 2.రాత్రయితే అనుమానంగా సంచరించే వారిని ప్రశ్నించండి. 3.శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెత కటం,రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది. 4.ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి. 5.వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని ఇంటి కి వచ్చేలా ప్రణాళిక వేసుకొండి. 6.పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది. 7.ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధులు "అపరిచితులు" సమాచారం పేరుతో వస్తే



నమ్మకుండా ఉండాలనీ చెప్పండి. 8.విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చినమ్మి వెళ్లకూడదు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీ దైన వస్తువులు ఇంటిలో ఉంచకపోవడమే మంచిది (లేదా) బ్యాంక్ లాకర్లో పెట్టుకోవడం మంచిది. 9.కాలనీల వారిగా "గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలి. 10.తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించండి. 11.పోలీస్ శాఖ వారికి అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించండి. 12.ప్రత్యేకంగా మీ చుట్టు ప్రక్కల వారి ల్యాండ్ ఫోన్ నెంబరు (లేదా) సెల్ ఫోన్ నెంబర్లు మీదగ్గర ఉంచుకోగలరు. 13.మీరు బయటకు వెళ్తున్న సంగతి వెంటనే సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు.ప్రయాణం పూర్తయ్యక, ఇంటికి వచ్చిన తరువాత మాత్రమే ఫోటోలు,సమాచారం షేర్ చేసుకోండి. 14.విద్యుత్, గ్యాస్ లైన్, ఫ్రిజ్ మొ.వాటిని సరిగ్గా ఆఫ్ చేయండి. 15.ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించండి.లేదా డయల్ 100ను సద్వినియోగం చేసుకోండి.

# విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని అధిరోహించాలి

### - ప్రత్యేక ప్రేరణాత్మక శిక్షణ ఇచ్చిన జాతీయ అధ్యక్షురాలు మాధవి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఆర్కిడ్స్ స్కూల్ నందు ఇంపాక్ట్ ట్రైనర్స్ ద్వారా విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రేరణాత్మక తరగతులు నిర్వహించబడ్డాయని పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు మాధవి పాల్గొని విద్యార్థులకు జీవిత లక్ష్యం, గోల్ సెట్టింగ్ పై ప్రేరణాత్మక ఉపన్యాసం అందించారు. అలాగే జాతీయ సలహాదారు రామ చంద్రుడు ఫోకస్, సైబర్ సెక్యూరిటీ మరియు




కమ్యూనికేషన్ అంశాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమానికి ఆర్కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్ & చైర్మన్ Ch. గోవర్ధన్ రెడ్డి, ఆర్కే కాలేజెస్ సీఈఓ జైపాల్ రెడ్డి డైరెక్టర్ సదాశివ రెడ్డి ఇంపాక్ట్ జాతీయ సలహాదారు నక్క నవీన్, ఆర్కే కాలేజీ డీన్ నవీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ ప్రేరణాత్మక కార్యక్రమం విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా నిలిచింది. విద్యార్థుల్లో స్ఫూర్తి, దృఢ సంకల్పం పెంపొందించడమే కాకుండా భవిష్యత్తు దిశగా స్పష్టత ఇవ్వడంలో కూడా ఇది ప్రత్యేకమైన పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సీఈఓ జైపాల్ రెడ్డి డైరెక్టర్ సదాశివరెడ్డితో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ ఓసినీ అందించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రెంజల్**

అనారోగ్యంతో బాధ పడుతున్న అటువంటి బాధిత కుటుంబానికి సీఎం సహాయనిధి నుండి మంజూరైన టువంటి ఎల్ఓసిని



అందించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ తెలిపారు. శుక్రవారం రెంజల్ మండలంలోని తాడి బిలోలి గ్రామానికి చెందిన సాలూర ప్రశాంత్ అనే యువకుడు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న అతనికి మెరుగైన చికిత్స కొరకు బోధన్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి చొరవతో, ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును కుటుంబీకులకు అందజేశారు. ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి సహకారంతో చెక్కు మంజూరు కావడంతో కుటుంబీకులు మరి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోధన్ యూత్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నరసయ్య, పురం లక్ష్మణ్, కుద్దూస్, యోగేష్, శ్రీనివాస్, సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## స్వస్థ్ నారీ స్త్రీశక్తి పరివార్ ఆరోగ్య శిబిరం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని జంగంపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వస్థ్ నారీ స్త్రీశక్తి



పరివార్' ఆరోగ్య శిబిరాన్ని వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి ప్రారంభించారు. ఆరోగ్య శిబిరంలో 72 మంది మహిళలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.43 మందికి మలేరియా, డెంగ్యూ, ఆర్ బీఎస్,హెచ్ బీ,బీపీ,షుగర్,టీబీ తెమడ నమూనా సేకరణ, ఫైలేరియా, హెచ్ఐవీ పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని చెప్పారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు, ఎం ఎల్ హెచ్ పి ఐశ్వర్య, సూపర్వైజర్స్ మంజూర్,లావణ్య,గంగమణి, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ డిఆర్పి సుధాకర్,లింక్ వర్కర్ లావణ్య, ఏఎన్ఎంలు వినోద, శ్రీలత, జ్యోతి,ఆశా కార్యకర్తలు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# డైట్ కళాశాల విద్యార్థుల ధర్నా

**సూర్య మోపాల్**

డైట్ కళాశాల ముందు ఆర్టీసీ బస్సులు (రిక్వెస్ట్ స్టాప్) నిలపాలని డిమాండ్ చేస్తూ డైట్ విద్యార్థులు శుక్రవా రం ధర్నా చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తాము సదూర ప్రాంతాల నుంచి కళాశాలకు వస్తామని. అయితే ఎక్స్‌ప్రెస్ బస్సులు కళాశాల ముందు నిల వడం లేదన్నారు. అలాగే కొన్ని పల్లె వెలుగు బస్సులు కూడా ఆపడం లేదం టూ వాపోయారు. కళాశాల దాటినా తర్వాత బస్ స్టాప్‌లో నిలపడంతో నడుచుకుంటూ వచ్చే సరికి ఆలస్యం అవుతుందని అన్నారు. దీంతో అటెండెన్స్ పడటం లేదని వివరించారు. ఈ విషయం ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని కళాశాల కళాశాల ముందు రిక్వెస్ట్ స్టాప్ ఉన్న నిల




పడం లేదని పేర్కొన్నారు.గత ఏడాది నుంచి ఇదే సమస్య నెలకొందని అన్నారు. మరో వైపు ధర్నా చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు విద్యార్థులను నచ్చ జెప్పే ప్రయత్నం చేసారు. సమస్యను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో వారు వేనుతిరిగారు.

## పీఆర్టీయూ మోపాల్ మండల అధ్యక్షులుగా కొట్టూర్ దేవదాస్

**సూర్య మోపాల్**

పీఆర్టీయూటీఎస్ మోపాల్ మండల ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటిం చారు. మోపాల్ జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు సమావేశమై వివిధ అంశాలపై చర్చించి కార్యాచరణను రూపొందించిన అనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు. పీఆర్టీయూటీఎస్ మండలాధ్యక్షుడుగా కొట్టూరు దేవదాష్, ప్రధాన కార్యదర్శిగా ఎం రాజశేఖర్, ఉపాధ్యక్షురాలిగా నీరజ ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ గౌడ్, మండల ఉపాధ్యయులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రానికి చెంది న ముదిరాజ్ కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 4 లక్షల 90 వేల రూపాయల రూపాయల నిధులను ఎంపీ లాండ్స్ కింద నిధులు మంజూరు చేయించినట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్య దర్శి నర్సిరెడ్డి తెలిపారు. మంజూరైనటువంటి ఉత్తర్వులను ఏలేటి మల్లికా ర్జున్ రెడ్డి తన నివాసంలో ముదిరాజ్ కులస్తులకు అందజేశారు అన్నారు. ఇట్టి నిధులను మంజూరు చేసిన ఎంపీ అరవిందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా నిధుల మంజూరు కోసం కృషిచేసిన బాల్కొండ బిజెపి నియో జకవర్గ ఇన్చార్జ్ మల్లికార్జున్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వేల్పూర్ మండల బిజెపి అధ్యక్షులు బేల్దారి నవీన్, బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మలకన్న గారి మోహన్, మండల కార్యదర్శి భానుచందర్, పెద్దాల నాగేష్, వేల్పూర్ మాజీ సర్పంచ్ తీగల మోహన్, అలాగే ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హిందీ దివస్ గీతంను ఆవిష్కరించిన డిఇఓ

**సూర్య కామారెడ్డి టౌన్**

హిందీ ఉపాధ్యాయులు గఫూర్ శిక్షక్ రచించి రూపొందించిన హిందీ గీతం పాట సిడిని జిల్లా విద్యా శాఖాధికారి రాజు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ పాటలో




హిందీ భాష ప్రాముఖ్య తను తెలియజేసేల ఈ పాటను రూపొందించినట్టు గఫూర్ శిక్షక్ అన్నారు.సింగర్ సుధ ఈ పాటను చక్కగా పాడగా ప్రసిద్ధ సంగీత దర్శకులు అష్ట గంగాధర్ సంగీతాన్ని అందించారని హిందీ భాషా ప్రేమికులు ఈ పాటను ఆదరించాలన్నారు.గఫూర్ శిక్షక్ సాంగ్స్‌లో ఈ పాటను చూడ వచ్చు అని అన్నారు. హిందీ భాషనే కాకుం డా తెలుగు భాషల్లో కూడా మంచి రచనలు చేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సైన్స్ అధికారి సిద్ధరాములు హిందీ ఉపాధ్యాయులు ఆది నారాయణ సురేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ టి ఏ ఆఫీసులో అవగాహన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి టౌన్**




జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఆదేశాను సారం కామారెడ్డి జిల్లా పోలీస్ కళా బృందంచే ఆర్టిఏ ఆఫీస్ కామారెడ్డిలో అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఇట్టి అవగాహన కార్యక్రమంలో సైబర్ నేరాలు ఎదురై నప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి వెంటనే కేసు నమోదు చేయాలని తెలియజేశారు అలాగే ఆడవాళ్ళకి ఏదైనా సమస్యలు ఎదురైన ప్పుడు 8712686094 నెంబర్‌కి కాల్ చేసి మాట్లాడవచ్చునని అలాగే పోలీసు శాఖ తరపు నుంచి సహాయం కావలసినప్పుడు డయల్ 100 కాల్ చేయాలని తెలియజేశారు. అలాగే ఇట్టి కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల నివారణ డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవింగ్ మాదకద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టకుండా ఎటువంటి చర్యలు తీసుకు న్నారు తెలియజేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కార్యశాల

**సూర్య నసురుల్లాబాద్**

బాన్సువాడ పట్టణంలోని స్థానిక ఎస్.ఆర్.ఎన్.కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో "ప్రభుత్వ ప్రధాన సంక్షేమ పథకాలు" అనే అంశంపై శుక్రవారం కార్యశాల నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇందూర్ గంగాధర్ అధ్యక్షతన,మేరా యువ భారత్ కామారెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో ఉన్న ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ పథకాలు ,వనరులు ఎంతగానో తోడ్పడ తాయని,విద్యార్థులు ప్రజలకు అవగాహ న




కల్పించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మేరా యువ భారత్ ఇన్చార్జి సునీల్ రాథోడ్ మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల పథకాలు ప్రజలకు ఉపయోగ పడకుండా మిగిలిపోతున్నాయని పేర్కొన్నారు. ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్కు చెందిన వినోద్ కుమార్,రచన విద్యా ర్థులకు వివిధ పథకాల కింద లభించే లోన్లు,సబ్సిడీ లపై సమగ్రంగా వివరించారు.కెనరా బ్యాంక్ మేనేజర్ సచిన్ మాట్లాడుతూ లోన్ కోసం దరఖాస్తు చేసే సమయంలో సిబిల్ స్కోర్ కాపాడుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఎంపిడిఓ ఆనంద్ స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించగా, కళాశాల అధ్యాపకుడు డా. భగవాన్ రెడ్డి ప్రభుత్వ పథకాల లాభ నష్టాలను విశ్లేషించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ బున్ని వినయ్ కుమార్, ఎన్సీసీ కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు పోతరాజు శ్రీనివాస్, డా. రాజేష్, అధ్యాపకులు చిరంజీవి, అంబయ్య, డా. శంకర్రావు, డా. విఠల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థినీ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 33 మందికి కోర్టు శిక్షలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు ప్రత్యక్షంగానీ, పరోక్షంగానీ మధ్యమధ్యలో వాహనాలు నడపడం వలన ప్రధాన కారణమవుతున్నారు. కొన్నిసార్లు మద్యం సేవించి వాహనం నడిపినవారు స్వయంగా ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతుండగా, ఎన్నో కుటుంబాలు దాని వల్ల రోడ్డున పడుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయమూర్తుల ఎదుట హాజరుచేయడం ద్వారా జైలు శిక్షలు లేదా జరిమానాలు విధించడం జరుగుతోంది.శుక్రవారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 33 మందికి శిక్షలు విధించింది.1. 11 మందికి 1 రోజు జైలు శిక్ష (3 గురికి 1000 మరియు 8 మందికి 1100 జరిమానా). 2.22 మందికి ఒక్కొక్కరికి 1000 జరిమానా విధించబడింది. వీరిలో ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 06 గురికి, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురికి, గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరికీ



ఒక్కరోజు జైలు శిక్షతో పాటు (3 గురికి 1000 జరిమానా మరియు 8 మందికి 1100 జరిమానా) విధించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ. రాజేశ్ చంద్ర మాట్లాడుతూ "మీ కుటుం బాన్ని, ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు, మరికొందరు వికలాంగులై జీవితాంతం బాధ పడుతున్నారు. ఇకనైనా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదు. మీరు గమ్యా నికి సురక్షితంగా చేరుకోవడమే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం" అని జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర తెలిపారు.

## నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం

**- మెమోలు జారీ చేయాలని కమిషనర్కు ఆదేశం**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పారిశుధ్య కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ సిబ్బందికి మెమోలు జారీ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. శుక్రవారం కామారెడ్డి మున్సిపాలిటీలోని 15 వ వార్డులో గల వినాయక నగర్ లో అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు మొదలగు వాటిని అత్యవసరంగా పునరుద్ధరణకు ఎస్డిఆర్ఎఫ్ క్రింద మంజూరు ఇచ్చిన పనులను వెంటనే పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించినారు.శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించని కారణంగా సీరియస్ గా పరిగణించి వెంటనే సంబంధిత ఏరియా సానిటరీ జవాన్ మరియు ఇన్స్పెక్టర్లకు 24 గంటలలో సమాధానం తెలియజేయుటకు షో కాజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్,వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటె ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందూర్ ప్రైమరీ స్కూల్‌లో బతుకమ్మ, విజయదశమి సంబరాలు

**సూర్య బోధన్**

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లోని ఇందూర్ ప్రైమరీ స్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ, విజయదశమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధారణతో, పూలతో అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ నృత్యాలు నిర్వహించారు. బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విజయదశమి సందర్భంగా విద్యార్థుల్లో విజ్ఞానానికి ప్రాధాన్యత చాటే కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఉత్సవాల ద్వారా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు విద్యార్థులకు పరిచయం అయ్యాయి. సత్యం చెడుపై గెలిచే విజయదశమి సందేశం చక్కగా వినిపించింది. కార్యక్రమంలో కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, ప్రిన్సిపాల్ సుధా రాణి, విద్యా వికాస్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రావు, వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ హరికృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## న్యాయవాదులు ఎల్లారెడ్డి కోర్ట్ లో విధులు బహిష్కరణ...!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రం లోని మున్సిఫ్ కోర్టులో శుక్రవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 498(ఏ) ఐపీసీ కేసులో హన్మాన్ నాయక్,



అనిల్ కుమార్ అనే ఇద్దరు న్యాయవాదులపై భార్య వైపు బంధువులు దాడి చేసిన ఘటనకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నారు.ఎల్లారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ రావు నేతృత్వంలో న్యాయవాదుల అత్యవసర సమావేశం నిర్వహించి. అందులో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి, ఈరోజు కోర్టు పనులు మానుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ బహిష్కరణ కార్యక్రమంలో న్యాయవాదులు సతీష్ నామ శ్రీకాంత్, నావిద్, పద్మ పండరి, సాయి ప్రకాష్ దేశ్ పాండే, నాగం సాయిబాబా, నామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు దాడి ఘటనను ఖండిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఉమ్మడి నిజామాబాద్ కబడ్డీ పోటీలు ప్రారంభం

**సూర్య మాక్లూర్**



మండలంలోని అమ్రాద్ తండాలో శుక్రవారం ఉమ్మడి నిజామాబాద్ కబడ్డీ పోటీలు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంబించారు.ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యానికి మాదిరిగానే క్రీడలకు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. మండల కేంద్రంలో స్థలం చూసి మినీ స్టేడియం నిర్మించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కబడ్డీ పోటీలలో 26 జట్లు తలపడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,విండో ఛైర్మెన్ అశోక్,ఆర్మూర్ ఏఎంసీ ఛైర్మెన్ సాయిబాబా, బంజారా సేవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీహరి నాయక్,బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు రామావత్ నాయక్,మురళి నాయక్,కేతవత్ పీర్ సింగ్,తారాచంద్,సకారం,రాంజీ, దారసింగ్,శంకర్ నాయక్, నాయకులు గంగాధర్ గౌడ్,గంగారాం నాయక్,నర్సయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,దయాకర్ రావు,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శిపై దాడి హేయమైన చర్య

**సూర్య-బిక్కనూర్**

ప్రస్తుత పరిస్థితులలో గ్రామాన్ని తమ భుజస్కందాలపై మోస్తున్న పంచాయతి కార్యదర్శిపై దాడి చేయడం హేయమైన చర్య అని, జిల్లా గ్రామపంచాయతీ



కార్యదర్శుల సంఘ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆరోపించారు. జిల్లాలోని జుక్కల్ మండలంలోని మహిబాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ కుమార్ తన విధి నిర్వహణలో భాగంగా ఇంటి పన్నులు వసూలు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన అశోక్ రెడ్డి అనే వ్యక్తి పంచాయతీ కార్యదర్శిని దుర్భాషలాడుతూ బుధవారం గ్రామస్తులు అందరి ముందే భౌతికంగా దాడి చేశాడని ఆరోపిస్తూ శుక్రవారం సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి తో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు ఫిర్యాదు చేసినట్లు, పంచాయతీ కార్యదర్శి పై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## అంత్యక్రియలకు హాజరైన బారాస మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని అన్నసాగర్ గ్రామానికి చెందిన వెటర్నరీ డాక్టర్ ఆంజనేయులు తల్లి మనెమ్మ అంత్యక్రియలకు శుక్రవారం హాజరైన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్. శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెంట మండల నాయకులు మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు ఎగుల నర్సింలు, పటేల్ సాయిలు, రాజు, నాగం రాజయ్య, విఠల్, మంగా రెడ్డి, మనోజ్, మాజీ సర్పంచ్ నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.



## సఖి సేవలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య మాక్లూర్**




సఖి సేవలపై శుక్రవారం దాస్ నగర్ మహిళా గురుకుల కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సఖి కేంద్రం నిర్వాహకులు న్యాయవ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసరంలో బాలికలు 181 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలన్నారు.అదే విధంగా సైబర్ నేరాలు,బాలకార్మిక నిరోధకచట్టాలు,మహిళ సంరక్షణ చట్టాలు,బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.సఖినిర్వాహకులు కవిత,సౌమ్య,భానుప్రియ,సంగీత,కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య,అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్వో

**సూర్య రెంజల్**

ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డా. రాజశ్రీ ఆకస్మాత్తుగా సందర్శించి పరిశీలించారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించినటువంటి వైద్య శిబిరాన్ని ఆమె తనకి చేశారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ...స్వస్థి నారి సశక్తి పరివార అభియాన్ ఆరోగ్య మహిళా శక్తి వంతమైన కుటుంబం ఈ కార్యక్రమం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో 17th సెప్టెంబర్ నుండి 2వ తేదీ అక్టోబరు వరకు కొనసాగుతుంది.స్త్రీ వైద్య నిపుణురాలు డా కీర్తి, జనరల్ మెడిసిన్ ఫిజిషన్ డా శ్రీకాంత్, డెంటల్ సంబంధించిన డెంటిస్ట్ డా నీలిమ, కంటి వైద్య నిపుణులు డా ప్రియాంక చికిత్యలు అందిస్తున్నరని తెలిపారు.గర్భిణి స్త్రీలకు మాత శిశు ఆరోగ్య సంరక్షణ కార్డులను అందించారు,ఈ శిబిరానికి నోడల్ అధికారిగా డా వినయ్ కుమార్ వ్యవహరించారు. 188 మంది రోగులకు చికిత్య అందించారు, రక్త పరీక్షలు నిర్వహించారు, మందులు అందించారు అవసరమైన మెరుగైన చికిత్స కోసం కొందరిని ప్రభుత్వ జెనరల్ ఆసుపత్రి నిజామాబాద్ కు రిఫర్ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా షాహిస్త ఫిర్దోసే ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపే రవీందర్, రాణి, సూపర్ వైట్సుజాగ మాలింబి, ప్రమోదిత, ఇమ్రాన్, లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది శివ, రామకృష్ణ, పవన్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.